


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 13-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 286 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# జూన్ 2023 నాటికి సమగ్ర భూ సర్వే పూర్తి కావాలి



- సమగ్ర భూ సర్వేలో ఎక్కడా అవినీతికి తావు ఉండకూడదు
- ప్రతి 4 వారాలకు ఒకసారి సమగ్ర భూ సర్వేపై సమీక్ష చేస్తా
- సమగ్ర భూ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
- శాశ్వత భూహక్కు-భూరక్షపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

అమరావతి: వందేళ్ల తర్వాత దేశంలో తొలిసారిగా ఏపీలోనే భూముల సమగ్ర సర్వే చేపడుతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జూన్ 2023 నాటికి సమగ్ర భూసర్వే పూర్తి కావాలని, లక్ష్యాన్ని కచ్చితంగా చేరుకునే విధంగా సర్వే సాగాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత భూహక్కు-భూరక్షపై ఆయన గురువారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నీరబ్ కుమార్ ప్రసాద్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, భూగర్భ గనులశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి వి ఉషారాణి, రెవెన్యూశాఖ కమిషనర్ సిద్దార్థజైన్, ఏపీఎండీసీ వీసీ అండ్ ఎండీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... " సర్వేను అత్యంత ప్రాధాన్య అంశంగా చేపట్టాలి. అవినీతి రహితంగా, ఆదర్శవంతంగా సర్వే ప్రక్రియ ఉండాలి. సర్వేచేసిన వెంటనే గ్రామాల వారీగా మ్యాపులతో సహితం రికార్డులు అప్‌డేట్ కావాలి. భూమి కార్డులను రైతులకు ఇవ్వాలి. అనుకున్న సమయంలోగా సర్వేను పూర్తిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలి. సర్వే త్వరితగతిన పూర్తిచేయడానికి అవసరమైన వనరులను సమకూర్చుకోవాలి. డ్రోన్లు సహా ఇతర టెక్నికల్ మెటీరియల్‌ను అవసరమైన మేర కొనుగోలు చేయండి. అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సమకూర్చుకోవాలి. సర్వేలో పాల్గొంటున్న సిబ్బందికి అత్యుత్తమ శిక్షణ ఇవ్వండి. దీనికోసం నిపుణుల సేవలు వినియోగించుకోవాలి.

ఇంత పెద్ద ఎత్తున చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది, వారికి తగిన శిక్షణ ఇలా అన్ని అంశాలతో సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయండి. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడండి. సమగ్ర భూసర్వేపై ఏర్పాటైన కేబినెట్ సబ్‌కమిటీ ప్రతివారం కచ్చితంగా సమావేశం కావాలి.

సర్వేపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలి. అలాగే స్పందనలో భాగంగా కలెక్టర్లతో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా దీనిపై సమీక్ష నిర్వహిస్తాను. ప్రతి నాలుగు వారాలకు ఒకసారి సంబంధిత విభాగాల అధికారులతో కూడా సమగ్ర సర్వేపై సమీక్ష చేస్తాను. సమగ్ర సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. నిర్దేశించుకున్న గడువులోగా ప్రాజెక్టు పూర్తి కావాల్సిందే. సర్వే ఆఫ్ ఇండియాతో కూడా సమన్వయం చేసుకోవాలి. వారి సహకారాన్ని కూడా తీసుకోండి. సర్వే రాళ్ల కొరత లేకుండా చూడాలి. సకాలంలో వాటిని అప్పగించాలి" అని అన్నారు.

## ఆరుగురు మావోయిస్టు
# కీలక నేతల లొంగుబాటు



అమరావతి: ఏపీ-ఒడిశా సరిహద్దులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిరంతరం కూంబింగ్ సత్ఫలితాలనిస్తోంది. నిషేధిత మావోయిస్టు (సీపీఐ) పార్టీకి చెందిన ఆరుగురు కీలక సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. అరెస్టుకు సంబంధించిన వివరాలను ఏపీ డీజీపీ గౌతమ్‌సవాంగ్ గురువారం మీడియా సమావేశం ఏర్పాటు

తరువాయి 2లో..

# కెజిహెచ్ లో రోగులకు అత్యుత్తమ వైద్యం అందించాలి
## ఆరోగ్య శ్రీ కేసులకు సేవలను పెంచాలి

- జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున





వార్త 2లో...

# శ్రీ సింహావల్లి,తాయార్ల అమ్మవారికి బంగారపు పూత కవచాలు బహుకరణ

వార్త 8లో...

# తిరుమలలో నకిలీ టికెట్ల కలకలం

తిరుమలంం: తిరుమలలో నకిలీ టికెట్ల వ్యవహారం కలకలం సృష్టించింది. భక్తులకు నకిలీ టికెట్లను అంటగడుతున్న దళారులు దందా గుట్టు రట్టు అయ్యింది.

వార్త 8లో...

## భూ సంబంధిత సమస్యలను
# త్వరితగతిన పరిష్కరించండి...

జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లిఖార్జున..



విశాఖపట్నం : ఏపీఐఐసి, ఎన్ ఎ ఓ బీ, నక్కపల్లి, ఎన్ హెచ్ -16, పాడేరు గ్రీన్ క్యారిడార్ , ఆర్ అండ్ ఆర్, నిర్వాసితులకు గృహ నిర్మాణాలు తదితర అంశాలు, భూ సమస్య ల కు సంబంధించిన పనులను వేగ వంతంగా పూర్తి చేయాల్సింది గా జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు, విశాఖపట్నం,అనకాపల్లి,నర్సీపట్నం, ఆర్డీఓ లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,ఏపీఐఐసి అధికారులతో ,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల తహశీల్దార్ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఏ పీ ఐ ఐ సి , ఎన్ ఏ ఓ బీ, ఎన్హెచ్ 16 భూములకు సంబంధించి పనులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. వాటికి సంబంధించి ఏమైనా ప్రతి పాదనలు ఉంటే వెంటనే పంపించా లన్నారు. నక్కపల్లి, పాయకరావు పేట, అచ్చుతా పురం, రాంబిల్లి మండలాల్లో ప్రభుత్వ, మరియూ జిరాయితీ భూముల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. బీచ్ కారిడార్, రోడ్ల అభివృద్ధి పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం గా పూర్తి చేయాల్సింది గా ఆదేశించారు.

అనకాపల్లి, మునగ పాక, అచ్యుతాపురం రోడ్ అభివృద్ధి పనులకు సంబంధించి అబ్జెక్షన్స్ పై డ్రాఫ్ట్ డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. పైన తెల్పిన అంశాల పురోగతి పై ప్రతీ నెల సమీక్ష నిర్వహిస్తామనీ, సంబంధిత అధికారులు, సిబ్బంది పనుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఈ సమావేశం లో జాయింట్ కలక్టర్ ఆర్ గోవింద రావు, ఆర్డీవో లు పెంచల కిషోర్,సీతా రామా రావు,అనిత,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రంగయ్య, ఏపీఐఐసి జెడ్ ఎమ్ యతిరాజులు, మినిష్టరీ ఆఫ్ రోడ్ సేఫ్టీ పీ డి రవి షేక్, ఇతర అధికారులు హాజరయ్యారు.

## జీఎస్ఎల్వీ-ఎఫ్ 10 రాకెట్
# ప్రయోగం విఫలం



శ్రీహరికోట (సూళ్లూరుపేట): జీఎస్ఎల్వీ-ఎఫ్ 10 రాకెట్ ప్రయోగం విఫలమయ్యింది. మూడో దశలో రాకెట్ గతి తప్పింది. క్రయోజెనిక్ అప్పర్ స్టేజీ వద్ద సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో జీఎస్ఎల్వీ మిషన్ విఫలమైందని ఇస్రో ఛైర్మన్ శివన్ ప్రకటించారు.

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో జియో సింక్రోనస్

తరువాయి 2లో..

# ఏపీలో కొత్తగా 1,859 కేసులు..

బులెటిన్ విడుదల చేసిన వైద్యారోగ్య శాఖ



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 70,757 పరీక్షలు నిర్వహించగా.. 1,859 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 19,88,910 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 13 మంది బాధితులు ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 13,595కి చేరింది. 24 గంటల వ్యవధిలో 1,575 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 19,56,627కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 18,688 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,54,53,520 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది. అత్యధికంగా చిత్తూరులో నలుగురు ప్రాణాలు కోల్పోయారు.



## జిల్లాలో మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్

**- జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున**



విశాఖపట్నం : జిల్లాలో రేపు అన్ని ప్రభుత్వ పి.హెచ్.సి, సి.హెచ్.సి.లలో కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున ఒక ప్రకటన లో తెలిపారు. రేపు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వ్యాక్సినేషన్ మొదటి, రెండవ డోసులు వేయబడతాయి. కోవ్యాక్సిన్ మరియు కోవిషీల్డ్ రెండు అందుబాటులో ఉంటాయన్నారు. 45 సంవత్సరాలు దాటిన వారు, మరియు వయస్సుతో సంబంధం లేకుండా గర్భిణీ స్త్రీలు, 5సంవత్సరాల వయసు లోపు పిల్లలు కలిగిన తల్లులు, విద్యాశాఖలో పని చేయుచున్న ఉపాధ్యాయలు, అంగన్ వాడీ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది వ్యాక్సిన్ వేయించుకోవచ్చని తెలియజేశారు. మొదటి డోసు వేయించుకున్న వారందరూ రెండవ డోసు వేయించుకొనవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని పైన సూచించిన వారందరూ కోవిడ్ వ్యాక్సిన్ తప్పక వేయించుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

## స్టార్ మేకర్ సత్యానంద్ పర్యవేక్షణలో విభాస్ మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 1 ఆడిషన్స్




విశాఖపట్నం : వీరుమామ మరియు రతన్ రాజ్ సమర్పణ లో రాబోతున్న సినిమా కు ఆన్లైన్ లో 600 ఎంట్రీలు రాగ అందులో 30 మందిని తుది ఆడిషన్స్ కు ఎంపిక చేశామని నిర్మాత వీరుమామ తెలిపారు .శుక్రవారం ద్వారకానగర్ సన్ క్యాంపస్ సెమినార్ హాల్ లో జరగనున్న ఆడిషన్స్ కు పూర్తి కోవిద్ ప్రోటోకాల్ తో నిర్వహిస్తున్నామని , ఈ కార్యక్రమానికి 100 మందికి పైగా స్టార్ హీరోలను అందించిన స్టార్ మేకర్ సత్యానంద్ గారు ముఖ్య అతిధి గా రాబోతున్నారని రతన్ రాజ్ తెలిపారు. దర్శకులు బాబీ , రచయితల సారథ్యలో ఆడిషన్స్ జరుగుతాయని తెలిపారు.

## సాధిక్ ను అభినందించిన నగర మేయర్



విశాఖపట్నం :- ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యునిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి నియమించిన మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 39వ వార్డు కార్పొరేటర్ డా. మహమ్మద్ సాధిక్ జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని గురువారం ఆమె ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ సాధిక్ ను కాలుష్య నియంత్రణ మండలి సభ్యునిగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందించి, ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు.

## యొగాలో రామారావుకు గీతం పిహెచ్‌డి



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ నుంచి ఉప్పాడ రామారావు "యోగా థెరపీ ఇండివిడ్యువల్ ఇంటగ్రేషన్ అనే అంశంపై జరిపిన పరిశోధనకు గాను గీతం పి.హెచ్.డి అవార్డును ప్రకటించింది. ఈ పరిశోధనను డాక్టర్ ఎన్.ఝాన్సీరాణి పర్యవేక్షణలో జరిపినట్లు డాక్టర్ రామారావు తెలిపారు. ఈ పరిశోధన ద్వారా పతంజలి, అష్టాంగ యోగ ప్రక్రియలైన యమ,నియమ, ఆసన, ప్రాణయామ, ప్రత్యహార, ధారణ, ధ్యాన మరియు సమాధిలలో -ఆసన, ప్రాణయామ, ధ్యాన ప్రక్రియల ద్వారా యోగా చికిత్సను చేయడమెకాకుండా ఈ ప్రక్రియలతో పాటుగా, అలోపతి, ఆయుర్వేద సిద్ధ, నేచురోపతి, ఫిజియోథెరపి మరియు కైరోప్రాక్టిక్ ప్రక్రియలను యోగ చికిత్సను అనుసంధానం చేయవచ్చునని తన పరిశోధనల ద్వారా గుర్తించినట్లు డాక్టర్ రామారావు తెలిపారు.

## ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు

**శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు**



శ్రీకాకుళం : ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలని స్థానిక శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. నిజామాబాద్ గ్రామంలో రూ. 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రూ.21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, బురవల్లి రూ.40 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయం గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులకు అవసరమైన సమాచారం లభించే విధంగా పరిపాలనలో మార్పులు చేయడం జరిగిందన్నారు. అందరికి ఉపయోగపడే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ కొత్త వ్యవస్థను తీసుకువచ్చినట్లు తెలిపారు. అవినీతికి ఆస్కారం లేని పాలన అందించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. సంక్షేమ పథకాలను మధ్యవర్తులు, దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా మీ అకౌంట్ లొనే పథకాలకు సం0భంధించిన సొమ్ములను ప్రభుత్వం జమ చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలందించేందుకు ఉద్యోగాలను యువతకు కల్పించడమే కాకుండా ఆయా గ్రామ, వార్డుల్లో నివసించే రైతు నుంచి కూలీ వరకు అన్ని వర్గాలకు అవసరమైన సేవలను నిర్ణీత కాల వ్యవధిలో అందిస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఎవరి సిఫార్సులు లేకుండా, రాజకీయ జోక్యం లేకుండా, పైసా లంచం లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు, పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగు పద్మావతీ, సర్పంచ్ కాసులమ్మ, స్పెషల్ ఆఫీసర్ గుత్తి రాజారావు, తాహసీల్దార్ రామారావు, ఎంపిడివో రామ్ మోహన్, ఏవో ఉష కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు రాష్ట్ర అగ్రిమిషన్ సభ్యులు గొండు రఘురాం, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ మూర్తి, మాజీ ఉప జెడ్పి చైర్మన్ మార్పు ధర్మ రావు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరిస్తే సహించేదిలేదు



గాజువాక : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 182వ రోజుకు చేరుకున్నాయి. గురువారం జరిగిన రిలే నిరాహార దీక్ష ను ఉద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె రామకృష్ణ, యు. రామస్వామి,పి.వి. నగేష్ లు మాట్లాడుతూ భారతదేశంలోనే సముద్ర తీర ప్రాంతంలో గల ఏకైక ఉక్కు పరిశ్రమను నిర్వీర్యం చేయాలన్న సంకల్పంతోనే కేంద్ర ప్రభుత్వం నేటి వరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తీవ్రంగా విమర్శించారు. ఈ నిర్లక్ష్యాన్ని అధిగమిస్తూ సమిష్టి కృషితో ఈ పరిశ్రమను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఇందులో ఉందని వివరించారు. ఇది అన్ని స్థాయిల్లోనూ గుర్తింపు సాధించిందన్నారు. ఈ గుర్తింపును హరించే విధంగా కేంద్రం తన ప్రణాళికలు రూపొందిస్తోందని తీవ్రంగా దుయ్యబట్టారు. అందులో భాగమే ఈనెల 17 న 100% వ్యూహాత్మక అమ్మకాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఈ ప్రక్రియ జరగకుండా మనందరం మరింత ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షా శిబిరంలో బ్లాస్ట్ ఫర్నేస్(బీఎఫ్ ) నాయకులు వి. రామకోటేశ్వరరావు,సి హెచ్ సూర్యనారా యణ,ఎస్ . మురళి కృష్ణ, విజయ్ కుమార్,ఎం. రామచంద్ర రావు, నెల్లి అప్పలరాజు,ఎం. మహాలక్ష్మి నాయుడు,కె. పరంధామయ్య, సంతోష్ కుమార్ రాజు, భూషణ్, మంత్రి రవి కిరణ్, కె. వీరస్వామి, కె. మల్లేశ్వరరావు,కె. మధుసూదన్ రావు,సి. అబ్బాయి,ఎం. పెంటారావు, జి సత్యారావు, గౌరీ శంకర్, డి డి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి కార్యకర్తలు, విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి బ్లాస్ట్ ఫర్నేస్(బీఎఫ్ ) విభాగపు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు హయాంలో నెలకో సంస్థ వచ్చేది : నారా లోకేశ్



నెల్లూరు: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నెలకో పెద్ద సంస్థ వచ్చేదని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. నెల్లూరులో లోకేశ్ మీడియాతో మాట్లాడారు. తెదేపా హయాంలో రూ.5లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని ఒక సందర్భంలో స్వయంగా వైకాపా మంత్రే చెప్పారన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాకపోగా.. ఎన్నో పరిశ్రమలు ఇక్కడి నుంచి వెళ్లిపోయాయని ఆక్షేపించారు. శాంతి భద్రతలు బాగుంటేనే రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయని లోకేశ్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఇక ఉద్యోగాలు రావని తెలిసిన యువత నిరాశలో మునిగిపోయిందన్నారు. ఉద్యోగాలు రావనే బెంగతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అర్ధరాత్రి వచ్చి అరెస్టు చేస్తున్నారని లోకేశ్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం జగన్ సీఎం అయిన తర్వాత ఏపీలో 300 మంది నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అన్ ఎంప్లాయ్‌మెంట్‌లో దేశంలో ఏపీ 4వ స్థానంలో ఉందన్నారు.

## శ్రీకూర్మం భక్తుల కోసం కొత్త భవనం నిర్మాణం

శ్రీకాకుళం : పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కూర్మాం దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం కొత్త భవనం నిర్మాణం కాబోతోందని స్థానిక శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు వెల్లడించారు. శ్రీకూర్మం గ్రామ పంచాయతీలో అదిలీల ఫౌండేషన్ (న్యూఢిల్లీ) వారి ఆధ్వర్యంలో నిర్మించనున్న ధర్మ శాల నిర్మాణానికి ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూర్మనాథ ఆలయానికి సమీపంలో బస్టాండ్ దగ్గర ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని అని తెలిపారు. పితృదేవతలకు కర్మ కాండలకు అనేక ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారని, వారు వేచి ఉండడానికి సరియైన వసతి లేనందు వలన భక్తుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని అదిలీల ఫౌండేషన్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయన్నారు. దైవ భక్తి కలిగిన ఆదినారాయణ సంకల్పం నేడు కార్య రూపం దాల్చిందన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఆరుగురు మావోయిస్టు కీలక నేతల లొంగుబాటు

చేసి వెల్లడించారు. గత నెలలో మావోయిస్ట్ కమిటీ సభ్యుడు లొంగిపోయాడని.. ఈ రోజు మరో ఆరుగురు మావోయిస్టులు సరెండర్ అయ్యారని డీజీపీ గౌతమ్‌సవాంగ్ తెలిపారు. గతంలో సమస్యలపై మావోయిస్టులు వచ్చి స్థానికులతో మాట్లాడేవారు, ఇప్పుడు ప్రభుత్వం నుంచి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతంలో 20 వేల కుటుంబాలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని,ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేస్తోంది డీజీపీ వివరించారు. మహిళలకు సంబంధించి ప్రభుత్వ కార్యక్రమాలన్నీ.. ఆదివాసిగూడెంలకు సైతం చేరుతున్నాయని గౌతమ్‌సవాంగ్ వాఖ్యనించారు. గతంలో 8 మావోయిస్టు కమిటీలు ఉంటే ప్రస్తుతం నాలుగు ఉన్నాయి.. మావోయిస్టులు రక్తపాతం ద్వారా సాధించేదేమీ లేదని స్పష్టం చేశారు. అనేక మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారని పేర్కొన్నారు. వాలంటీర్ల వ్యవస్థ బాగా పని చేస్తోంది.. నేరుగా లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. గతంలో బాక్సైట్ సమస్య ఉండేది.. వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం వచ్చాక బాక్సైట్ జీవోలను రద్దు చేసిందని ఆయన అన్నారు. పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని డీజీపీ తెలిపారు.

## జీఎస్ఎల్వీ-ఎఫ్ 10 రాకెట్ ప్రయోగం విఫలం

లాంచింగ్ శాటిలైట్ వెహికల్(జీఎస్ఎల్‌వీ ఎఫ్-10) ప్రయోగించేందుకు బుధవారం వేకువజామున 3.43 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. గురువారం ఉదయం 5.43 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్ 10 రాకెట్‌ను ప్రయోగించారు. క్రయోజెనిక్ అప్పర్ స్టేజీ వద్ద సాంకేతిక సమస్య రావడంతో ప్రయోగం విఫలమయ్యింది.

దేశ భద్రత అవసరాలు, రక్షణ వ్యవస్థకు అనుసంధానం, దేశంలో ఉపద్రవాలు/విపత్తులు సంభవించినపుడు ముందస్తు సమాచారాన్ని తెలుసుకోవడం కోసం ఈవోఎస్-03 రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాన్ని ఉపయోగించాల్సి వుంది. ఈ ఉపగ్రహంలో మల్టీ-స్పెక్ట్రల్ విజిబుల్ అండ్ నియర్-ఇన్‌ఫ్రారెడ్ (6 బాండ్స్), హైపర్-స్పెక్ట్రల్ విజిబుల్ అండ్ నియర్-ఇన్‌ఫ్రారెడ్ (158 బాండ్స్), హైపర్-స్పెక్ట్రల్ షార్ట్ వేవ్ -ఇన్‌ఫ్రారెడ్ (256 బాండ్స్) పేలోడ్స్‌గా అమర్చారు. ఈ ఉపగ్రహం భూమికి 36 వేల కిలోమీటర్లు ఎత్తు నుంచి అత్యంత పవర్‌ఫుల్ కెమెరాలతో 50 మీటర్ల నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో భూమిపై జరిగే మార్పులను ఎప్పటికప్పుడు ఛాయా చిత్రాలను తీసి పంపించేవిధంగా రూపొందించారు. క్రయోజెనిక్ అప్పర్ స్టేజీ వద్ద సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం విఫలమైంది.

## కెజిహెచ్ లో రోగులకు అత్యుత్తమ వైద్యం అందించాలి

**ఆరోగ్య శ్రీ కేసులకు సేవలను పెంచాలి**



విశాఖపట్నం : కె.జి.హెచ్. లో రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని, పరిసరాలన్నింటిని శుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున వైద్యాధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరు కె.జి.హెచ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలను అధికం చేయాలని తద్వారా వచ్చే ఆదాయాన్ని కె.జి.హెచ్ అభివృద్ధికి వినియోగించాలన్నారు. నాడు-నేడు క్రింద షిఫ్టు చేయాల్సిన శాఖలను రిలోకేట్ చేయడానికి రెండు ప్లాన్ లను సిద్దం గావించాలన్నారు. వైద్య పరికరాల మరమత్తులకు బిల్లులను చెల్లింపు కోసం పెట్టాలన్నారు. కె.జి.హెచ్ కు కొత్త ఎమ్.ఆర్.ఐ. స్కాన్ తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. వేస్ట్ డిస్పొజిల్ పై చర్చించారు. తదుపరి కలెక్టరు ఎమర్జెన్సీ వార్డు పరిశీలించి డాక్టరుకు పలు సూచనలు చేశారు. వార్డులలో పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలన్నారు. ఒపి ప్రవేశద్వారం వద్ద వీల్ చెయిర్ లు, 24 గంటలు అందుబాటులో ఉంచి, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, జివిఎమ్ సి కమిషనర్ డాక్టర్ సృజన, కె.జి.హెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ వైధిలి,ఎపిఎమ్ ఎస్ ఐ సి ఇంజనీర్, ఎ.ఎమ్.సి .ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, డిఎమ్ అండ్ హెచ్ఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## పట్టు ఉత్పత్తిలో భారత్‌ది ద్వితీయ స్థానం

**గీతం సదస్సులో సిఎస్ఆర్‌టిఐ డైరక్టర్**

సాగర్‌నగర్: పట్టు ఉత్పాదన రంగంలో నిరంతర అధ్యయనాలు, రైతులకు శిక్షణ, నూతన పరిశోధనల ఫలితంగా దేశంలో పట్టు ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని ప్రస్తుతం పట్టు ఉత్పాదనలో ప్రపంచంలో భారత్ ద్వితీయ స్థానంలో ఉందని భారత ప్రభుత్వ టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ అనుబంధ విభాగం అయిన సెంట్రల్ సెరికల్చర్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (సిఎస్ఆర్‌టిఐ) డైరక్టర్ డాక్టర్ బాబూలాల్ వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సెరీబయోటెక్నాలజీ ప్రయోగశాల ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ ఈ -సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రపంచంలో ఐదు రకాలైన సిల్క్ ఉత్పత్తులను అందిస్తున్న ఏకైక దేశంగా భారత్ గుర్తింపు పొందిందని తెలిపారు. దేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహరాష్ట్రలలో మల్బరి సెరీకల్చర్ సాగు చేసే రైతుల అవసరాలకు తగిన విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించి ఉత్పాదన పెంచడానికి కృషి చేసామన్నారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సిల్క్ ఆధారంగా నూతన ఉత్పత్తులను రూపొందించడంపై దృష్టి పెట్టాలని పరిశోధకులకు సూచించారు. అమెరికా లోని స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం బయోమెటీరియల్స్ ప్రయోగశాల డైరక్టర్ ప్రొఫెసర్ ఆర్. జయకుమార్ మాట్లాడుతూ సిల్క్ ఉత్పత్తులను టిస్యూ ఇంజనీరింగ్‌లో ఉపయోగించవచ్చునని ముఖ్యంగా గుండెకు సంబంధించిన కణజాలాల పునరుత్పత్తికి వినియోగించవచ్చునన్నారు. సదస్సు కార్యదర్శి ప్రొఫెసర్ ఎమ్.అనిత మాట్లాడుతూ గీతంలోని సెరీబయోటెక్నాలజీ పరిశోధన కేంద్రం ద్వారా అధిక పట్టు ఉత్పత్తికి ఉపయోగపడే అధ్యయనాలు నిర్వహిస్తున్నామన్నారు. జార్ఖండ్‌లోని సెంట్రల్ తాసర్ రీసెర్చ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్త డాక్టర్ జె.పి.పాండే మాట్లాడుతూ తాసర్ రకం సిల్క్ ఉత్పాదనపై 3.5 లక్షల కుటుంబాలు ముఖ్యంగా గిరిజనులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.ఈ సిల్క్ ఉత్పాదన పెంపుపై తమ అధ్యయనాలు కొనసాగిస్తున్నామన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ హిందూపూర్ లోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెరీకల్చర్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌తో కలిసి రైతలకు సదస్సులో భాగంగా నూతన పరిశోధనలపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# కరోనా కష్టకాలంలో ఇంటర్ అడ్మిషన్లు

## ఎటువంటి రుసుము వసూలు చేయకుండా ఉచితంగా అడ్మిషన్లు జరిపించాలి

**అరకు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సత్యనారాయణ తామర్ల హుకుంపేట మండలం తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేత**



పాడేరు : అరకు పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సత్య నారాయణ తామర్ల హుకుంపేట మండలం తాసిల్దార్ కి వినతి పత్రం అందించడం జరిగింది. కరోనా కష్టకాలంలో ఇంటర్ అడ్మిషన్లు ఎటువంటి రుసుము వసూలు చేయకుండా ఉచితంగా అడ్మిషన్లు జరిపించాలి. తల్లి దండ్రులకు తమ పిల్లలను తమకు ఇష్టం వచ్చిన కళాశాలలో చదివించుకుని స్వేచ్ఛను కల్పించాలి.ఆన్లైన్ విధానం వలనగ్రామీణ ప్రాంత విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వలన ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు. విద్యార్థులు తమ దగ్గర ఉండే కళాశాలల్లో అడ్మిషన్లు దొరకకపోతే చదువు ఆపి వేసే ప్రమాదం ఉంది. ఆన్లైన్ విధానంలో పారదర్శకత ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎక్కువ నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుంది. ఇంటర్ అడ్మిషన్లు ఆఫ్లైన్ విధానంలోనే నిర్వహించి అన్ని కాలేజీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ కల్పించాలి. ప్రభుత్వ అనుమతి లేని, గుర్తింపు లేని కళాశాలల వివరాలు ప్రభుత్వ వెబ్ సైట్లో పొందుపరచాలి. అనుమతిలేని కళాశాలల వివరముల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. ఇంటర్ మొదటి సంవత్సరం చేరే విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా వారికి దగ్గరగా ఉండే కళాశాలలో అడ్మిషన్లు పొందే అవకాశం ప్రభుత్వం కల్పించాలి ఈ యొక్క కార్యక్రమంలో దుడ్డు వినోద్ కుమార్ టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి, చప్పాలి శంకర్ పి.రాము, తదితరులు పాల్గొనడం జరిగింది.

# డా.ఎస్.ఆర్.రంగనాధన్ 131 వ జయంతి వేడుకలు




విశాఖపట్నం : గ్రంథాలయాల నిర్వహణకు దిశా నిర్దేశం చేసిన నేత డాక్టర్. ఎస్. ఆర్. రంగనాధన్ 131 వ జయంతి వేడుకలు గ్రంధాలయల నిర్వహణకు ప్రజలకు పాఠకులకు మెరుగైన సేవలు అందించుటకు కొత్త కొత్త పధకాలు రూపొందించిన నేత డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జీవితం గ్రంథ పాలకులకు ఆదర్శనీయమని సొసైటీ ఫర్ ప్రమోషన్ అఫ్ అధ్యక్షలు శ్రీ పి ఎస్ ఎన్ మూర్తి అన్నారు గురువారం జిల్లా గ్రంథాలయములో గ్రంధాలయి సాస్త్రీ పితామహుడు ఎస్ ఆర్ రంగనాధన్ 131వ జయంతి వేడుకలు నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎన్ రాధికా అధ్యక్షత వహించారు. తొలుత ఎస్ ఆర్ రంగనాథన్ చిత్ర పటానికి పూల మల వేసి జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పి.ఎస్.ఎన్. మూర్తి గ్రంధాలయ అభివృద్ధికి రంగనాథాన్ సూచించిన పంచ సూత్రాలు పుస్తకాల అమరిక వంటి పలు పధకాలు నేటికీ అనుసారనీయమని అన్నారు.

అలాగే 2006 నుండి ఎస్ పి పి ఎల్ తరపున ప్రతి గ్రామం ఒక గ్రంధాలయం అనే నినాదంతో పనిచేస్తున్నా మన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అటువంటి ఆలోచన చేయడం సొసైటీ ఫర్ ప్రమోషన్ పబ్లిక్ లైబ్రరీస్ తరపున కృతాజ్ఞతలు తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఎన్ రాధికా మాట్లాల్డుతూ గ్రంధాలయ అభివృద్ధి పాఠకుల సేవలు చేయుట రంగనాథన్ రూపొందించిన పధకాలు అవలంభించడం సిబ్బందికి ఆయన జీవితం మార్గదర్శం. ఈ కార్యక్రమాలు గ్రంథ పాలకులు వి.అజేయ్ కుమార్, ఎన్ వి నరసింహం, బి వి ఎస్ అప్పారావు, సూర్యకళ, చంద్రకళ, పోలితల్లి, కనకరాజు, లక్ష్మణ రావు, జ్యోతి వర్మ, కృష్ణ, అరుణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక గ్రంథ పాలకులచే పిఎస్ఎన్ మూర్తి కి ఎన్.రాధికాకి జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

# మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుని విమర్శిస్తే చూస్తూ ఊరుకోము

## ఐఎన్‌టీయు కాంగ్రెస్ కార్మిక సంఘం



భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ విషయంలో టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను ఖండిస్తూ కాకర్లపూడి వరహాలరాజు అధ్యక్షతన ఐఎన్‌టీయు కాంగ్రెస్ కార్మిక సంఘం, విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూని యాన్ నాయుకులు వరహాల రాజు మాట్లాడారు టీడీపీ వారు మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ మీద మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. 2014 నుండి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం లేబర్ మినిష్టర్లు మరియు గంటా శ్రీనివాసరావు తేల్చలేని జ్యూట్ మిల్ సమస్యను కేవలం మూడు నెలల్లో తేల్చి కార్మికులు కు రావాల్సిన బకాయిలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇప్పిస్తున్నారన్నారని .అగ్రిమెంట్ లో

మీ టిఎన్‌టీయుసి నాయకులు సంతకం పెట్టారన్నారు. మీరు తెలిసి తెలియని మాటలు మాట్లాడవద్దని ఇంకోసారి ముత్తంశెట్టి శ్రీనివాసరావుని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మచ్చలేని నాయకుడు మన మంత్రి అని కొనియాడారు. కార్మికులు పక్షాన ఈ రోజు వరకు అండగా నిలబడి ప్రతి ఒక్కరుకి న్యాయం చేస్తున్నారన్నారు.అభివృద్ధి అంటే అవంతి.అని తెలుసుకోమన్నారు.

ఈ కార్యక్రమంలో జీరు వెంకటరెడ్డి,దల్లి అప్పలరెడ్డి, చిల్ల వెంకట రమణ,మునకాల ఆదినారాయణ, తదితర నాయకులు, కార్మికులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి

# కొయ్యూరు మండల సమస్యలు

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో రోడ్లు, తాగునీరు, నెట్‌వర్క్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే అభివృద్ధి కార్యక్రమాలపై పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మీతో కలిసి వైసిపి కొయ్యూరు మండల జల్లి బాబులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. దీనిపై సీఎం జగన్ సానుకూలంగా స్పందించారని జల్లి బాబులు తెలిపారు.



సీఎంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జల్లి బాబులు

# మారని మత్స్యకారుల తలరాతలు

## వలలో చేపలు చిక్కితినే వారి కడుపు నిండేది



అచ్యుతాపురం : తరాలు మారినా తమ తలరాతలు మారలేదని మండలంలో పూడిమడక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . చేపలు వేట లేక - పూటగడవక దిక్కుతోచని స్థితిలో మత్స్యకారులు కుటుంబ జీవనం కష్టతరంగా మారింది. నిత్యం చేపలతో కళకళలాడే పూడిమడక తీరం చేపలు లేక ఇప్పుడు కళాహీనంగా మారింది. సముద్రంలో 100 తెప్పలు (పడవలు) వేటకు వెళ్తే 2,3 తెప్పలు చేపలుతో వస్తే మిగితా తెప్పలు ఖాళీగా తిరిగి వస్తున్నాయి. వలలో, గెలానికి చేప చిక్కితినే వారి కడుపు నిండేది లేకపోతే ఆరోజు వారికి పస్తులే. శ్రమించి చేపలు వేటకు వెళ్తున్న వేటసాగక తిండిలేక తమ బతుకులు దుర్భరంగా మారు తున్నా యని వాపోతున్నారు. గ్రామంలో 90 శాతం మత్స్యకారులు చేపల వేటపైనే ఆదారపడి జీవనం సాగిస్తున్నారు. బతుకుతెరువు కోసం ఒడ్డున ఉన్న పడవను 12 మంది భుజాలపై మోసి, కెరటాలు దాటి నీటికి ఎదురీది వెళితే, చేపలు పడితే అదృష్టం లేకపోతే నిరాశతో తిరుగురావడమేనని గంగపుత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి కోవిడ్ మంచాలు వితరణ



గాజువాక : ప్రభుత్వ ఆసుపత్రిలలో చేరే రోగులకు మంచాలు లేక అవస్థలు పడుతున్న వారికోసం సీడ్స్ సంస్థ ఆర్థిక సహాయంతో భారతీయ జనతాపార్టీ గాజువాక నియోజకవర్గ కో ఆర్డనేటర్ కరణం రెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో గురువారం 6 కోవిడ్ మంచాలను అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి డా.లీలా , డా.ఉషా లకు అందజేశారు. ఈ సందర్బంగా కె ఎన్ ఆర్ మాట్లాడుతూ ఇప్పటికే కోవిడ్ మొదటి, రెండో దసలు చూశామని ఈ మహమ్మారి బారినపడి ఎంతో మంది ఆప్తులను, స్నేహితులను, బంధువులను కోల్పోయమని అన్నారు. ఇప్పుడిప్పుడే ఈ మహమ్మారి నుండి బయటపడుతున్నామని ఇంతలోనే మల్లి ఈ మహమ్మారి 3 వ దశ అంటూ బయపెడుతోందన్నారు. ఈ కరోనా మూడో దశలో ఏ ఒక్కరూ దాని బారిన పడకుండా వుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మాస్క్ లు ధరించడం సామాజిక దూరం పాటించడం శానిటేషన్ వాడడం వంటి జాగ్రతలు తీసుకోవాలన్నారు. దేశ ప్రదాని నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశ వ్యాప్తంగా ఇప్పటికే 55 కోట్ల టీకాలను ఉచితంగా ప్రజలకు అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో చేరే రోగులకు మంచాలు లేక ఇబ్బందులు పడుతున్న వారికోసం సీడ్స్ సంస్థ ముందుకు వచ్చి అక్సిజన్ తో కూడిన మంచాలను వితరణ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. సంస్థ ప్రతినిధి గౌరి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే తమ సంస్థ నుండి జిల్లాలో సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో 65 మంచాలను ప్రభుత్వ ఆసుపత్రులకు, కోవిడ్ కేర్ సెంటర్ లకు అందజేయడం జరిగిందని చెప్పారు.

ఈ నియోజకవర్గంలో ఉన్న అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరిగిందని అలాగే గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాలలో ఉన్న పి హెచ్ సిలకు కూడా కరణం రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు తాతారావు, నాగేశ్వరావు, బిజెపి ముఖ్య నాయకులు గుటూరు శంకరరావు, బోండా ఎల్లాజీరావు, ఈశ్వరరావు,నాగేశ్వర రావు,రోహిణి,వర్రి లలిత, పుష్పలత, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశపాత్రునిపాలెంలో జిమ్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా సౌత్ ఏసిపి, అంజిరెడ్డి హాజరు



పరవాడ : జివిఎమ్ సి 79వ వార్డులో దేశపాత్రునిపాలెం నందు గైన్స్ ఫిట్నెస్ క్లబ్ ఎండి శివ ఆధ్వర్యంలో , గాజువాక సౌత్ ఎసిపి డాక్టర్ రాజ్ కమల్ మరియు 79వ వార్డు వైసిపి సినియర్ నాయకులు కాసు అంజిరెడ్డి హజరై వీళ్ళు చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి జిమ్ ప్రారంభించారు. ఈసందర్భంగా గాజువాక సౌత్ ఎసిపి డాక్టర్ రాజ్ కమల్ మాట్లాడుతూ ప్రపంచంలో మనుషలందరూ కరోనా ప్రభావంతో ఆరోగ్యం ఫిట్ నెస్ లేఖ మనుషులు సతమతం అవుతున్న తరుణంలో చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు ఈ జిమ్ వచ్చిన వారందరినీ అన్ని విధాలుగా వాళ్లకి ట్రైనింగ్ ఇచ్చి ఎవరికి కూడా ఏ లోటుపాట్లు లేకుండా అంత క్రమశిక్షణతో నడపాలని సూచించడం జరిగింది.అనంతరము కాసు అంజిరెడ్డి మాట్లా డుతూ జిఎమ్ చేయడము ద్వారా శరీర ధృడత్వాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు.జిమ్ టీమ్ మెంబర్స్ అందరికీ అభినందనలు తెలియజేశారు ,ఈ కార్యక్రంలో రాష్ట్ర దళిత నాయకులు భయ్యా మల్లయ్య ,బూసి వెంకట్రావు, గుత్తుల బాలయ్య ,ఎం డి రాజు ,నూక రాజు, ఆర్ ఆర్ నాయుడు, రేబాక నరేష్, కమిటీ మెంబర్ నడుపూరు రమణ ,మాజీ సర్పంచులు ఎంపిటీసీలు బంధువులు స్నేహితులు జిమ్ టీమ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎక్కడ జగన్?

## - బండారు అప్పలనాయుడు






సబ్బవరం : నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎక్కడ జగన్ అని టీడీపీ నాయకుడు బండారు అప్పలనాయుడు అన్నారు మూడు రోడ్ల కూడలిలో గురువారం టీడీపీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి బండారు అప్పలనాయుడు పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు కార్యకర్తలు ప్రపంచ యువత దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు అప్పలనాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికలలో జగన్ ఇచ్చిన హామీలలోని నిరుద్యోగ సమస్య తీరుస్తానని నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు ఇస్తానని హామీఇచ్చి ప్రగల్బాలు పలికి ఉద్యోగాలు ఇవ్వలేక పోయారని ఆరోపించారు తన పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులు అందరికీ ఉద్యోగాలు ఇస్తానని మాట తప్పము మడం తిప్పమని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత మరచి పోయారన్నారు. నిరుద్యోగ భృతి కల్పించ లేదు సరి కదా ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు ఈ కార్యక్రమంలో మిడతాడా మహాలక్ష్మి నాయుడు, గవర అప్పారావు, గండి దేముడు, పిబివిఎస్ఎన్ బుచ్చి రాజు, రేషిపూడి రమణ, పళ్ళ తాతారావు, కోరాడ శ్రీను, ఎం.అక్కుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సహాయ సంఘాల సభ్యులతో ప్రధాని మోదీ ముఖాముఖి



సహాయక సంఘాల సభ్యులు

గొలుగొండ : గొలుగొండ మండలంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఆత్మనిర్బర్ నారిశక్తిసే సంవద్ గొలుగొండ మండలంలో అన్ని ఆర్‌బికేలో తిలకించడం జరిగింది. ప్రధాన మంత్రి స్వయం సహాయక సభ్యులు చేస్తున్న జీవనోపాధి, సామాజిక, ఆర్థిక కార్యక్రమంలు గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతీ స్వయం సహాయక సంఘం సభ్యురాలు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరచడానికి ముందుకు రావాలని ప్రధాన మంత్రి సందేశము ఇవ్వడం జరిగింది. అలాగే కరోనాను అందరూ ఎదుర్కొవవడానికి సామాజిక దూరం పాటించాలని, మాస్క్ ధరించాలని మీరు పాటిస్తూ అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం గోవిందరావు, సీసీలు సిబ్బంది పలువురు మహిళలు పాల్గొన్నారు.

# హాసిని డెంటల్ క్లినిక్ ప్రారంభం



భీమునిపట్నం : స్థానిక చిన్న బజార్ లో గురు వారం హాసినీ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవం జరిగింది. ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ బరటం శ్రీనివాస్, డాక్టర్ అనుపమ శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి డాక్టర్ లావణ్య కాళ్ళ భీమిలి లో బ్రాంచ్ ప్రారంభిం చడం చాలా మంచి విషయమని, ప్రజల్లో దంతాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య కాళ్ళ, సన్నీ కాళ్ళ తదితరులు పాల్గొన్నారు. భీమిలి లోని ప్రముఖులు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండల నాయకులను కలిసిన వియ్యపు చిన్నా





పరవాడ : పరవాడ మండల నూతన టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికయిన రావాడ గ్రామానికి చెందిన వియ్యపుచిన్నా పరవాడ మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధరావు, పరవాడ టీడీపీ జడ్పిటిసి అభ్యర్థి అట్టా సన్యాస అప్పారావు ని మర్యాదపూర్వకంగా వాళ్ళుస్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా అయనకు శుభా కాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వియ్యపుచిన్నా మాట్లడుతూ నాపై నమ్మకంతో నాకు మండలపార్టీ పదవి కట్టబెట్టినందుకు గానూ ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు.

మండలములో టిడిపి బలోపేతానికి కృషి చేస్తాను అని ఈ సందర్భంగా వియ్యపుచిన్నా తెలిపారు. ఈ కార్యక్రమంలో రావాడ మాజీ ఎంపిటిసి సభ్యులు సారిపల్లి జోగినాయుడు తథితర్లు పాల్గోన్నారు.

# తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అధ్వర్యంలో యువతతో కలిసి ర్యాలీ



పాడేరు : యువత దినోత్సవం సందర్భంగా గురువారం విశాఖ జిల్లా పెదబయలు మండలం లక్ష్మీపేట గ్రామములో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అధ్వర్యంలో యువతతో కలిసి ర్యాలీ నిర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారంజి ప్రసాద్ మాట్లాడుతూ యువతకు భరోసా లేకుండా ఈ ప్రభుత్వం చేస్తుందని నిరుద్యగ సమస్య విపరీతంగా పెరిగపోయిందనీ గత తెలుగుదేశం ప్రభు త్వం ఉన్నప్పుడు నిరుద్యోగ యువతకు నిరు ద్యోగ భృతి ఇచ్చేవారని వైసీపీ ప్రభుత్వం కనీసం నిరుద్యోగ యువత కోసం పట్టించుకోవటం లేదని యువత అందరూ ఆలోచించాలని కోరారు.

లక్ష్మీపేట గ్రామంలో యువతతో కలిసి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ టీడీపీ నాయకులు రామారావు, యువత పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పర్యటనలకు వెళ్లాలనుకునే భక్తులకు ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ శుభవార్త



విశాఖపట్నం : ఆధ్యాత్మిక పర్యటనలకు వెళ్లాలనుకునే భక్తులకు ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ శుభవార్త చెప్పింది. కరోనా వైరస్ మహమ్మారి కారణంగా ఇన్నాళ్లు యాత్రలకు వెళ్లలేని పర్యాటకుల కోసం రెండు టూర్ ప్యాకేజీలను అందిస్తోంది. గురువారం విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఐఆర్‌సిటీసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ డీ.ఎస్.జీ.పీ కిషోర్ ప్యాకేజీ వివరాలను తెలియజేశారు. రేణుగుంట నుంచిఈ నెల 27 వ తేదీన మొదలై నెల్లూరు, ఒంగోలు,విజయవాడ, గుంటూరు ల మీదుగా ఆగ్రా, మధుర, వైష్ణోదేవి ఆలయం, అమృతసర్ గోల్డెన్ టెంపుల్, పాకిస్తాన్ బోర్డర్ వాఘా బోర్డర్,జలంధర్, హరిద్వార్,ఢిల్లీ తదితర క్షేత్రాలను సందర్శిచి సెప్టెంబర్ ఆరవతేదీన ముగిసేలా మొదటి టూర్ ప్యాకెజీ గా నిర్ణయించినట్లు తెలిపారు. స్లీపర్ క్లాసులో 10 ,400 రూపాయలు, త్రీ టైర్ ఏ సీలో 17 ,330 రూపాయలు చెల్లించాలని తెలిపారు.మహాలయ పిండదాన్ తర్పణ్ పేరిట రూపొందించిన రెండో ప్యాకేజీ 25 -09 -2021 న సికింద్రాబాద్ లో మొదలై విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం మీదుగా వారణాసి, ప్రయాగ, గయ క్షేత్రాలను సందర్శించుకుని 01 -10 -2021 న తిరిగి సికింద్రాబాదు చేరుకుంటుందన్నారు. బస, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్, బస్సులో సైట్ సీయింగ్, ట్రావెల్ ఇన్స్యూరెన్స్ తదితరాలన్నీ ప్యాకేజీ లో కలిసి ఉంటాయన్నారు. పూర్తి దక్షిణ భారత శాఖాహారాన్ని అందచేస్తామన్నారు. కరోనా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మొత్తం సిబ్బంది వాక్సిన్ వేయించుకున్నారని తెలిపారు.ఆసక్తిగల యాత్రికులు 8287932318 ,8287932281, 7670908300 నంబర్లలో సంప్రదించి ఇతర వివరాలు బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చని కిషోర్ తెలిపారు.ఈ సమా వేశంలో విశాఖపట్నం స్టేషన్ డైరెక్టర్ రాజగోపాల్, ఐఆర్‌సిటీసీ ఏరియా అధికార చంద్రమోహన్ బిసా పాల్గొన్నారు.

# విజయవంతమైన రక్తదాన శిబిరం



కొయ్యూరు : కొయ్యూరు జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో మేమున్నాము కోవిడ్ సేవా సంఘం, ఏఎస్ రాజా వాలంటీర్ బ్లడ్ బ్యాంక్ విశాఖ పట్నం వారి సహకారంతో గురువారం నిర్వ హించిన రక్తదాన శిబిరం విజయవంత మైంది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తిరుమల రావు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి.ప్రసాద్, సర్పంచ్‌లు సింహాచలం, మాకాడ బాలరాజు, మేమున్నాము టీమ్ సభ్యులు జాలుమూరి గిరిబాబు మాస్టారు, అనిశెట్టి చిరంజీవి, సూర బోయిన శ్రావణ్ కుమార్, కురుజు శ్రీనుబాబు, తోటలూరు శివ, సాంబమస్టార్, దారబాబు మాస్టార్, దిబ్బనాని, లకే సురేష్, అంబటి నూక రాజు, పిడి రాజా పాల్గొన్నారు.

# టిసిఎస్ లో ఆదిత్య విద్యార్థుల విజయకేతనం



విశాఖ సిటీ : టి.సి.ఎస్. కంపెనీ వారు వర్చువల్ పద్ధతిలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ కళాశాల నుండి 48 విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి వేతనం సంవత్సరానికి రూ. 2,20,000 ఉంటుంది. వీరు డిగ్రీ పూర్తి అయిన తరువాత 2021 సంవత్సరంలో ఉద్యోగాల్లో ప్రవేశిస్తారు. ఎంపిక అయిన విద్యార్థులకు ప్లేస్మెంట్ ఆఫీసర్ టి. సింహాచలం, వైస్ ప్రిన్సిపల్ డి.వి.వి. ఫణి కుమార్ మరియు అధ్యాపకుల సహయ సహకారాలతో స్పెషల్ ట్రైనింగ్ క్లాస్లను నిర్వహించి వారి విజయానికి కారకులయ్యారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.ఎన్.శేషా రెడ్డి ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందిచారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా.ఎన్.సుగుణా రెడ్డి, ఆకడమిక్ డైరక్టర్ డా.బి.ఇ.యల్ నాయుడు, మరియు ప్రిన్సిపల్ కె.మురళీ మోహన్ రావు, విద్యార్థులను ఉద్దేశిస్తూ డిగ్రీ స్థాయిలోనే ఒక ప్రముఖ సంస్థలో ఎంపిక కావటం అభినం దనీయమని తెలిపారు.

# కామెడీ కింగ్' జానీ లివర్ నుండి యాక్టింగ్ నేర్చుకోండి

విశాఖపట్నం : ప్రముఖ నాన్-అకడమిక్ ఎడ్‌టెక్ ప్లాట్‌ఫామ్, అన్లుక్లాస్, దేశవ్యాప్తంగా ఉన్న వ్యక్తులకు పరిశ్రమలోని ఉత్తమమైన వాటి నుండి నేర్చుకునే అవకాశాన్ని అందిస్తోంది. పరిశ్రమ అనుభవజ్ఞుల నుండి తరగతులను అందిస్తోంది. చిత్ర పరిశ్రమ తరగతులను మెగాస్టార్‌లైన మనోజ్ బాజ్‌పేయి, జానీ లివర్ బోధన, నటన మరియు ధర్మ ప్రొడక్షన్ యొక్క శశాంక్ ఖైతాన్ దర్శకత్వం భోదిస్తున్నారు. ఈ వృత్తుల్లోకి ప్రవేశించాలనుకునే వ్యక్తులకు మరియు కళాకారులకు మార్గదర్శకత్వం అందించడానికి అన్లుక్లాస్ రూపొందించబడింది ఈ ప్రక్రియ గురించి తెలియని వారు ఈ సెషన్ల ద్వారా సెలబ్రిటీలు తమ విజయ రహస్యాన్ని వెల్లడిస్తారు మరియు విజయవంతమైన కెరీర్‌కు అవసరమైన సాంకేతిక నైపుణ్య పరిజ్ఞానాన్ని కూడా నేర్పిస్తారు. అలాగే, వినియోగదారుల కోసం, అన్లుక్లాస్ ప్రముఖ బోధకులతో భాగ స్వామ్యమై ఆన్‌లైన్ మాడ్యూల్‌లను రూపుం దిసంచింది, వీటిని అతి తక్కువ రుసుముతో యాక్సెస్ చేయవచ్చు. యూజర్లు, ఒక్కో కోర్సుకు ఒక్కోసారి ఫీజు చెల్లించిన తర్వాత ఆన్లైన్ లో చదువు కొనసాగించవచ్చు. ప్రముఖ అస్య నటుడు జానీ లివర్ మాట్లాడుతూ 'నాకు చాలా సంతోషంగా ఉంది, కామెడీ ఇప్పుడు పూర్తి స్థాయి కెరీర్ గా మారింది మరియు హాస్య నటుల పట్ల ప్రజలకు ఎంతో అభిమానం ఉంది. నా అన్‌లుక్లాస్‌లో 23 పాఠాలు ఉంటాయి, ఇందులో స్టాండ్-అప్ కామెడీ మరియు నా మొత్తం ప్రయాణం ఉంటుంది. హాస్య కళా కారుడు, మెరుగుదల, కెమెరా సిగ్గును అధిగ మించడం, శైలిని ఎలా అభివృద్ధి చేసుకోవడం మొదలైన రంగస్థల ప్రదర్శన మొదలైన అంశాలు ఉంటాయి' అని అన్నారు.

# క్షేత్ర స్థాయిలో విఎంఆర్‌డీఏ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన మెట్రోపాలిటన్ కమిషనర్ కె.వెంకట రమణారెడ్డి, ఐఏఎస్





వి.ఎం.ఆర్.డి.ఏ : విఎంఆర్డీఏ చే నిర్మించబడుతున్న ఎస్ఇఏ హ్యారియేర్ మ్యూజియం, రామ్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్, చిన ముషిడివాడ కల్యాణమండపం నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మెట్రోపాలిటన్ కమిషనర్ కె.వెంకట రమణారెడ్డి, హ్యారియేర్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను డిసెంబర్ నాటికల్లా పూర్తి చేయాలని ఈ లోపు గోవా నుంచి తీసుకొని రావలసిన ఆర్టిఫెక్ట్స్ ను త్వరతగతిన తీసుకొని రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఇంటిగ్రేటెడ్ మ్యూజియం మరియు టూరిజం కాంప్లెక్స్ (ఐఎంటీసీ) లో భాగమైన సబ్-మెరైన్ హెరిటేజ్ ముజియం మరియు ఫుడ్ కోర్ట్స్ నిర్మాణానికై సంబంధించిన ఎస్టిమేట్స్ తయారి పూర్తి చేసి టెండర్లును పిలవాలని ఆదేశించారు. అనంతరం రామ్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు మరియు చిన ముషిడివాడ కల్యాణమండపం పనులు పరిశీలించారు. చిన్నముసిడివాడ కల్యాణ మండపం పనులు పూర్తి పూర్త యిన కారణంగా పబ్లిక్ ఆక్షన్ ద్వారా వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో కార్యదర్శి రఘునాథ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు మరియు సహాయక ఇంజనీర్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సియ్యారి దొన్నుదొర



అనంతగిరి : విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కింజవరపు అచ్చం నాయుడు ని నూతనంగా నియమితులైన టీడీపీ - ఎస్‌టిసెల్, ఎ.పి రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర గురువారం కలవడం జరిగింది.

ఎస్టీ సెల్, రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజ వ్యతిరేక విధానాలు మరియు పార్టీ బలోపేతానికి సంబంధించిన విషయాలు చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, శంకరరావు భీమన్న, రాజు, గుండు తదితరులు కలిశారు.

# గొలుగొండ మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా నల్లబెల్లి శ్రీనివాసరావు



సర్పంచ్‌లు

గొలుగొండ : గొలుగొండ మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా విప్పలపాలెం సర్పంచ్ నల్లబెల్లి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. గొలుగొండ మండలంలో 27 గ్రామ పంచా యతీల్లో నూతనంగా ఎన్ని కైన సర్పంచులు గురువారం గొలు గొండ మండల పరిషత్ కార్యా లయంలో సమావేశమయ్యారు. సర్పంచ్‌ల వారి సమస్యల పరిష్కారం కొరకు సంఘం అధ్యక్షుడుగా విప్పలపాలెం సర్పంచ్ నల్లబెల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా పత్తి రమణ, కార్యదర్శిగా కసిపల్లి బుజ్జి, సంయుక్త కార్యదర్శి బిడజాన రాజేశ్వరి, కోశాధికారి కొల్లి రాంబాబు, సంయుక్త కోశాధికారిగా రాజన పద్మను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నల్లబెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్లు అందరి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ రిపేర్ చేసి గిరిజన రైతులను ఆదుకోవాలి

## సీపీఎం పార్టీ డిమాండ్



పాడేరు : సిపిఎం పార్టీ నాయకత్వం వర్షాలు లేక పంటలు వేయని ప్రాంతాల్ని పరిశీలించింది గ్రామంలో రైతులతో మాట్లా డింది సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శంకర్ రావు మాట్లాడుతూ హుకుంపేట మండలంలో 9 లిఫ్ట్ ఇరిగేషన్ లు ఉన్నాయి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ లో పరిధిలో వేలాది ఎకరాల సాగు భూములు రెండు పంటలు పండేవి లిఫ్ట్ ఇరిగేషన్లు పని చేయక పోవడం వలన గిరిజన రైతులు వర్షాలపై ఆధారపడి పంటలు పండిస్తున్నారు.కొంతిలి, మారేలా ఎత్తిపోతల పథకాలకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రిపేర్లు చేసిన ఒక చుక్క నీరు కూడా అందడం లేదు.కొంతిలి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని ఐదు వందల ఎకరాలు భూములు నీరు అందించేవి.రెండు సంవత్సరాలు క్రితం 50 లక్షల రూపాయల తో కొంతిలి. లోనిర్మిచారు నేటికి ఒకచుక్క నీరు రైతులకు అందలేదు. ఈ సంవత్సరం వర్షాలు లేక పోవడం వలన గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆకుమడులు ఎండిపోతున్నాయి గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని, తక్షణమే లిఫ్ట్ ఇరిగేషన్లు వాడుకలోకి తీసుకురావాలని సిపిఎం పార్టీ హుకుంపేట మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది. సిపిఎం మండల కార్యదర్శి వి.లక్ష్మణ్ రావు ,మండల కమిటీ సభ్యులు కె.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం







అనంతగిరి : అనంతగిరి మండలం, బొర్రా జంక్షన్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎస్టిఎఫ్ఐ జెండాను ఆవిస్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శెట్టి రాంబాబు, వి.వి.ఈశ్వరరావు, పుడిగి. దేముడు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేయాలి. 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ మంజూరు చేయాలని తెలియజేశారు.కార్యక్రమం అనంతరం మండల తహశీల్దారు .ఎమ్.వి. ప్రసాద్‌కి మెమో రాండం అందిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో వంతల. భాస్కరరావు బిడ్డ. సింహాచలం, కిల్లో. వెంకటరావు, శెట్టి పరమేష్,పంచాడి.రామ్ చందర్,జమితి.సత్యనారాయణ, కుమిడి.భాను,టి.రామకృష్ణం నాయుడు, కె.సూర్య ప్రకాష్, జె.గంగులు,లైకోన్ దాసు,నరాజి. మల్లేశ్వర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

## బియ్యం కార్డుదారులు ఈ-కేవైసి నమోదు చేయించాలి

మాకవరపాలెం : మండలంలో బియ్యం కార్డుదారులంతా తప్పనిసరిగా ఈ-కైవేసి నమోదు చేయించుకోవాలని సిఎస్‌డిటి శంకర్‌రావు తెలిపారు. ఈ ప్రక్రియను సంబంధిత వాలంటీర్ ద్వారా ఆగస్టులోగా పూర్తి చేయాలన్నారు. కుటుంబంలో చిన్న పిల్లల ఆధార్ వివరాలను కూడా పొందుపర్చాలనాన్రు. ఈ-కైవేసి నమోదు చేసుకోని వారికి రేషన్ సరఫరా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు.

## వివేకానంద అనాధ ఆశ్రమంలో

# వృద్ధుల కోసం.. ప్రత్యేక వైద్య శిబిరం

### నెల రోజులకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ

విశాఖపట్నం : విశాఖ వన్టౌన్లో ఉన్న అనాధ ఆశ్రమంలో..ఏజ్ కేర్ ఫౌండేషన్..వృద్ధుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు వృద్ధులందరికీ..బిపి, షుగర్ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు.నెల రోజులకు సరిపడు మందులను ఉచితంగా అందజేశారు. ఏజ్ కేర్ ఫౌండేషన్ కి చెందిన వైద్య సిబ్బంది పుండరీకాక్షయ్య, కమలప్రియ పాల్గొన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరారు. తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు.

# భాగ్యలక్ష్మికి అభినందనలు



గాజువాక : కామన్ వెల్త్ యూత్ ప్రోగ్రాం (%యూ%) ఆసియా యువజన అవార్డు గ్రహిత ఇ.పి.యస్. బాగ్య లక్ష్మిని అంతర్జాతీయ యువ జన దినోత్సవ సందర్భంగా గురువారం పలువురు ప్రత్యేకంగా అభినందించారు. 54 కామన్ వెల్త్ దేశాలలో భారత దేశం కూడా ఒకటి. ప్రతి సంవత్సరం ఈ 54 దేశాలలో ఒక్కొక్క దేశం నుండి ఒక యువకుడికి, ఒక యువతికి ఈ అవార్డును ఇస్తారు. ఈ అవార్డును 1997 లో భారత దేశం తరపున అందుకున్న యువతి భాగ్యలక్ష్మి కావడం విశేషం. యువజన వ్యవహారాలలో , సామాజిక సేవ లో చైతన్య కార్యక్రమాలలో విశేష కృషి చేసిన 15 నుండి 29 సం?రాల లోపు యువతీ, యువకులకు ఈ అవార్డును అందిస్తారు. ఈ అవార్డు క్రింద ఒక మెమెంటో, మెడల్ మరియు సర్టిఫికెట్ కామన్ వెల్త్ ప్రాంతీయ కేంద్రం - ఇస్తుంది. భారత దేశంలో ప్రాంతీయ కేంద్రం చండీఘడ్ లో ఉంది. అరుదైన అత్యంత విశిష్టమైన ఈ ఈ అంతర్జాతీయ అవార్డును భాగ్యలక్ష్మీ పొంది 25 సంత్సరాలు అవుతున్న సందర్భంగా ఆమెను యువజన సంఘాల వారు, స్వచ్ఛంద సంస్థలు అభినందనలలో ముంచెత్తాలు.

ఈ అవార్డు స్ఫూర్తితో భాగ్యలక్ష్మి తరువాతి కాలంలో రాష్ట్రపతి అవార్డు వరకు ఎదగడం మనకు తెలిసిందే.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలి : సర్పంచ్ శిరీష

మాకవరపాలెం : పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌తో పాటు ఎస్సై రామకృష్ణారావు మండల కేంద్రమైన మాకవరపాలెంలో రహదారికి ఇరువైపులా రెండు వందలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాకవరపాలెం పంచాయతీ పరిధిలో పలు చోట్ల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

# వార్డు సచివాలయాలనుఆకస్మిక తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున





విశాఖపట్నం : . గురువారం జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున సాగర్ నగర్ -1, సాగర్ నగర్ -2 వార్డు సచివాల యాలను ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది విధులపట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు.

ప్రతీ సబ్జెక్ట్ ను పూర్తిగా అవగాహనచేసుకోవాలన్నారు. డేటా ప్రాసెసింగ్, టౌన్ ప్లానింగ్, సంక్షేమం, పరిపాలన, శానిటేషన్, మహిళ పోలీస్ తమ విధులను ఖచ్చితంగా నిర్వహించా లన్నారు.

ప్రజల ఇచ్చే ఫిర్యాదుల పై వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తెలియ జేయాలన్నారు.

# ఆక్రమణలో ప్రభుత్వ స్థలాలు



గాజువాక : జీవీఎంసీ 65వ వార్డ్ పెడగంట్యాడ మండలం జేఎన్ ఎన్ యు ఆర్ ఎ ఎం కాలనీ సర్వే నెంబర్ 274లో గల ప్రభుత్వ భూమి లో కొంతమంది వ్యక్తులు షాపుల పేరుతో అక్రమణలకు పాల్పడుతున్నారు. కొన్ని రోజుల క్రితం అక్కడ ఒక షాపు ఆక్రమణ కు గురి కాగా అది ఇప్పుడు ఒకటి కాస్త మూడు అయ్యాయి. తాజాగా షాపుల వెనకాల ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకోరులు చదును చేస్తున్నారు. అంతేకాకుండా కేటగిరి 2 కరెంట్ మీటర్ కూడా ఏర్పాటు చేసుకునేందుకు విద్యుత్ అధికారులు కొమ్ము కాస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

దీనిపై అక్కడ నివశిస్తున్న కొంతమంది సచివాలయం సిబ్బందికి కంప్లైంట్ చేయగా వెంటనే సచివాలయ అధికారులు స్పందించి పది రోజుల క్రితం అక్కడ నోటీసులు అంటించడం జరిగింది. అయినప్పటికీ ఆక్రమణదారులు ఆ స్థలాలను ఖాళీ చేయకుండా ఆక్రమించడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఉన్నతాధికారులు అక్కడ జరుగుతున్న ఆక్రమణలపై స్పందించక పోవడం వెనుక భారీ మొత్తం చేతులు మారాయని ప్రచారం జోరుగా సాగుతుంది. అధికారులు లంచాల మత్తు వదలకపోతే ఆ వెనకాల ఉన్న కొండను సైతం పూర్తిగా ఆక్రమించడం జరుగుతుందని,దీనివలన ప్రభుత్వానికి తీరని నష్టం జరుగుతుందని, విలువైన ప్రభుత్వ భూమి కబ్జా కొరల్లో చిక్కు కుంటుందని, పచ్చని గిరులు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంటాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే వాటిమీద చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలు తొలగించాలని, ఆక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను గ్రామస్తులు కోరుకుంటున్నారు.



# ప్రమాదకర పరిశ్రమలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి


- చేపడుతున్న భద్రతా చర్యలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి.
- పరిశ్రమలున్న పరిసర ప్రాంత గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలి..
- ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న సిబ్బందికి ఇన్సూరెన్స్ తప్పనిసరి..
- ప్రతి పరిశ్రమల యాజమాన్యం తప్పనిసరిగా మాక్ డ్రిల్ నిర్వహించాలి..
- డిసిజి చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున ఆదేశాలు...

విశాఖపట్నం : జిల్లాలో గత రెండు సంవత్సరాల కాలంలో ప్రమాదాలు సంభవించిన ఫ్యాక్టరీలలో ఇప్పటివరకు చేపట్టిన భద్రత చర్యలు , చేపడుతున్న చర్యలపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ మరియు "డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూపు "చైర్మన్ డాక్టర్ ఏ మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు . గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూపు సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అత్యంత ప్రమాదకరమైన (మేజర్ హజార్డ్స్) ఫ్యాక్టరీల కు సంబంధించి పూర్తి వివరాలను తెలియ జేయాలన్నారు. ఆయా ఫ్యాక్టరీలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఫ్యాక్టరీల లో పనిచేస్తున్న సిబ్బంది , కార్మికులకు ఇన్సూరెన్స్ తప్పనిసరి అన్నారు. ఫ్యాక్టరీలు మాక్ డ్రిల్ తప్పనిసరిగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమల పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.. అదేవిధంగా కళాశాలలు, పాఠశాలల్లోచదువుతున్న విద్యార్థులకు పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలు, వాటి నుండి రక్షణ, నివారణ తదితర అంశాలపై క్విజ్, వక్తృత్వ, వ్యాస రచన పోటీలను నిర్వహించాలన్నారు.

జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివ శంకర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్కు వివరించారు. డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ (డీసీజీ) కేంద్ర ,రాష్ట్ర , జిల్లా ,మరియు లోకల్ గ్రూపులు ఉన్నాయన్నారు.

జిల్లాల ఉన్న (మేజర్ హజార్డ్స్) ప్రమాదకర ఫ్యాక్టరీలకు సంబంధించి ఆఫ్సైట్,ఆన్సైట్ ఎమర్జెన్సీ ప్లాన్స్ పై సమీక్ష చేయడం జరుగు తున్నదన్నారు. అదే విధంగా ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్స్ నిర్వహిస్తు న్నారన్నారు.



జిల్లాలో మొత్తం 19 మేజర్ హజార్డ్స్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, వీటిలో 11 పబ్లిక్ సెక్టర్ యూనిట్ లు, 8 ప్రైవేట్ సెక్టర్ యూనిట్స్ అన్నారు. ఎల్ జి పాలిమర్ ప్రమాదం సంభవించిన తర్వాత ఫ్యాక్టరీస్ ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ డిపార్ట్మెంట్ తో పాటు ఇద్దరు ఆంధ్ర యూనివర్శిటీ ప్రొఫెసర్ లతో కూడిన కమిటీ స్పెషల్ డ్రైవ్ కింద ఎంఎహెచ్ కేటగిరి ఫ్యాక్టరీ లలో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. స్టీల్ ప్లాంట్, కోరమండల్ ,హెచ్పిసిఎల్ , గేయిల్, ఏపీఎల్ లు ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో జీవీఎంసి కమిషనర్ డాక్టర్ జి సృజన,జ ాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, ఆర్డిఓ పెంచల కిషోర్, జి ఎం డీఐ సి రామలింగరాజు, ఫైర్ ,పొల్యూషన్ ,ఎన్ డిఆర్ ఎఫ్ ,ఎస్ డి ఆర్ ఎఫ్ ,పోలీస్, మెడికల్, అగ్రికల్చరల్,ట్రాన్స్పోర్ట్ తదితరులు హాజరయ్యారు.

# జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్‌గా వాసుపల్లి శ్రీహరి

భీమునిపట్నం : భారతీయ జనతాపార్టీ విశాఖపట్నం జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ గా భీమిలి నియోజకవర్గం మంగమారిపేటకు చెందిన వాసుపల్లి శ్రీహరిని జిల్లా పార్టీ నియమించడంతో భీమిలి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు అధ్యక్షతన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన వాసుపల్లి శ్రీహరి మాట్లాడుతూ జిల్లా మత్స్యకార సెల్ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్ రాజు, మాజీ రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్ రాజు, భీమిలి నియోజకవర్గం కోఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తూ 14 ఉప కులాలుగా ఉన్నటువంటి మత్స్యకారులు యొక్క జీవన విధానం అస్తవ్యస్తంగా ఉందన్నారు, కేంద్ర ప్రభుత్వం యొక్క ఆత్మ నిర్భర్ భారత్ కు సంబంధించి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు పద్మనాభం మండల ఇన్చార్జ్ ఉప్పాడ అప్పారావు, 1, 2, 4 డివిజన్ల అధ్యక్షులు ఐనాడ మాధవ, శీరపు రామలక్ష్మి, బత్తిన వెంకటరమణ, రెండో డివిజన్ ప్రధానకార్యదర్శులు రేఖ కరుణ, కురిమిళ్ళ కవిత, ఒకటో డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గణేష్, మద్దిల పద్మారావు, శీరపు ధరణి తదితరులు పాల్గొన్నారు.

# కిలపర్తి సేవలు చిరస్మరణీయం

- ఘనంగా తొమ్మిదవ వర్ధంతి కార్యక్రమం - నివాళిలు అర్పించిన ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు





దేవరాపల్లి : రాజకీయ కురువృధుడు కిలపర్తి సూరి అప్పారావు సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో కిలపర్తి సూరి అప్పారావు తొమ్మిదవ వర్ధంతి కార్యక్రమం ద్రోణంరాజు సత్యనారాయణ ఆడిటోరియం ఆవరణంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూడి సూరి అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూరి అప్పారావు తనయుడు కిలపర్తి భాస్కరరావు సమకూర్చిన నూతన వస్త్రాలను వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనరేషన్ యువ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు పలువురు రాజకీయ నాయకులు సూరప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీపీ అభ్యర్థి కిలపర్తి రాజేశ్వరి, మండల వైసిపి నాయకులు వరదరెడ్డి సింహాచలం నాయుడు, వేచలపు అప్పలనాయుడు, గండిపడల అప్పలరాజు, కె.వి.రమణ, గుండు రాంబాబు, వాలేటి నాగరాజు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తా

## సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ



అచ్యుతాపురం : ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు సహకారంతో ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తానని పూడిమడక సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ అన్నారు. గురువారం మండలంలో...

మత్స్యకార గ్రామమైన పూడిమడక అగ్ని ప్రమాద బాధితులను సర్పంచ్ వైసిపి నాయకులతో కలిసి పరామర్శించారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోలవరపు పారు నాయుడు, ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మీరవి, యువ నాయకులు సూరాడ ధనరాజు, విఆర్ఓ తదితరులు ఉన్నారు.

### జగనన్న ఇళ్ల కాలనీలో నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలి

గొలుగొండ : జగనన్న ఇళ్ల కాలనీలో నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని గొలుగొండ ఎంపిడిఒ డేవిడ్ రాజు గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో గృహనిర్మాణశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ త్వరలో జగనన్న ఇళ్ల కాలనీలో నిర్మాణాలు చేపట్టే విధంగా సిబ్బందికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి రఘురాం తదితరులు పాల్గొన్నారు.



*మేడారం సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయాన్ని గురువారం స్థానిక మురళి నగర్ జంక్షన్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. మేడారం సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయం గురూజీ సహదేవ రాజు దేవి దంపతులు అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె సూర్యనారాయణ, పూజారి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.*

# స్కూల్స్, కాలేజీలు తెరిచే లోపుగా వాక్సినేషన్ పూర్తి చేయాలి

విశాఖపట్నం : స్కూల్స్ కాలేజీలు తెరిచే లోపుగా ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, 18 ఏళ్ళు దాటిన విద్యార్థులందరికీ వాక్సినేషన్ చేయడానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ద ప్రతిపాదికన చర్యలు చేపట్టాలని అల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి కోరుతూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలిండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడతూ కోవిడ్ మహమ్మారి వ్యాపించిన విపత్కర పరిస్థితులలో విద్యా సంస్థలన్నీ మూతబడి, ఇంతవరకు కేవలం ఆన్ లైన్ లో విద్యా బోధన జరిగింది. ఈ ఆన్ లైన్ ను ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ బోధనా పద్ధతిగా ప్రస్తుతించినప్పటికీ, ఈ పద్దతి మొత్తం బోధన-అభ్యసన ప్రక్రియను బాగా దెబ్బతీసింది. విద్యా ప్రమాణాలు ఘోరంగా పతనం కావడానికి దారితీసింది.

ప్రత్యక్ష ఉపాధ్యాయుని బోధనా పద్దతికి మరే ఇతర పద్దతి ప్రత్యామ్నాయం కాదని ఆచరణలో రుజువైంది. అంతేకాక పేద మరియు గ్రామీణ కుటుంబాల పిల్లలు ఆన్ లైన్ తరగతులకు హాజరయ్యే ఆర్థిక స్థోమత, అనుకూలతలు లేక చాలా వివక్షతకు గురయ్యారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి స్కూల్స్, కాలేజీలను తెరచి విద్యా ప్రక్రియ సజావుగా సాగించడానికి చర్యలు చేపట్టడం మినహా మరొక మార్గాంతరం లేదు. అయితే స్కూల్స్, కాలేజీలు తెరిచినప్పుడు విద్యార్థుల ఆరోగ్య భద్రత గురించి తల్లిదండ్రులలో ఆందోళన ఉంది.

ఎందుకంటే ఒక పథకం ప్రకారం జరగాల్సిన వాక్సిన్ల ఉత్పత్తి, పంపిణీలలో ఎన్నో లోపాలున్నాయి. ఇక కోవిడ్ మార్గదర్శకాలు, సానిటేషన్, భౌతిక దూరం వంటి నిబంధనలు కేవలం పేపర్లకే పరిమితమవుతున్నాయి.

కావున ప్రభుత్వాలు తక్షణం స్పందించి వాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, కోవిడ్ మార్గదర్శకాలు పటిష్టంగా అమలు కావడానికి చర్యలు చేపట్టి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలోని భయాందోళనలను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీయు తులు రమాప్రభు, విజ్ఞానంద్, ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దుపై సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

అచ్యుతాపురం : సీపీఎస్ రద్దుపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. గురువారం యుటిఎఫ్ మండల శాఖ ఆద్వర్యంలో సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ తహశీల్దార్ రాంబాయికి వినతిపత్రం అందజేశారు . సీపీఎస్ రద్దుపై సీఎం ఇచ్చిన హామీ నేరవేర్చడంలో అధికారుల వైఖరి ఉద్యోగుల, ఉపాధ్యాయులను మనస్తాపానికి గురిచేస్తుంది. ఈ మనస్థాపం ఆగ్రహ జ్వాలగా మారకముందే సీపీఎస్ రద్దు చేయాలని వినతిపత్రంలో పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు నిడదవోలు శ్రీనివాస రాజు, ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి , పి లావణ్య, సత్యనారాయణ, అనూష, మధురవేణి తదితరులు పాల్గొన్నారు.



# నిజాలు మాట్లాడితే వైసీపీ నాయకులకు ఎందుకంత ఉలిక్కిపాటు..?

## కొయ్యూరు బీజేపీ మండల నాయకులు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొయ్యూరు : వాస్తవాలు చెబితే ఎందుకు కంగారు పడుతున్నారో అర్ధం కావడం లేదని బిజెపి మండల అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు, అరకు జిల్లా ఎస్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు అన్నారు. గురువారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి బుగ్గన విశాఖ వెళ్లి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కేడిపేటకి బయలుదేరే ముందు రెండు గంటల పాటు కాళ్లు పట్టుకున్నారని మేము అనలేదే అన్నారు. నిజాయిలనే మీడియా ద్వారా తెలియజేశామే తప్ప కేంద్ర మంత్రి స్టేజికి రాకుండా వెనుదిగరడానికి కారణం ఆమె రెండు గంటల ఆలస్యంగా విశాఖ నుంచి బయలుదేరడం, దానికి కారణం రెండు గంటల పాటు బుగ్గన ఆమెతో మాట్లాడుతూ ఉండిపోవడమే కారణమన్నారు. శరభన్నపాలెం పర్యటన షెడ్యూల్‌లో లేకపోయినా తీసుకెళ్దామని లోకులగాంధీ చేసిన ప్రయత్నంలో తప్పేంటో అర్ధం కావడం లేదన్నారు. అలా అయితే అరకు ఎంపి ఇంటికి వెళ్లడం కూడా షెడ్యూల్లో లేదన్నారు. కాబట్టి దాన్ని కూడా తప్పు పట్టాలా అని ప్రశ్నించారు. మీడియాలో స్టేట్‌మెంట్స్ మేమిస్తే దీనికి మా నాయకుడు లోకులగాంధీని వారి కుటుంబ సభ్యుల మీద సోషల్ మీడియాలో కామెంట్ చేయడం సమంజం కాదన్నారు. ఈ విషయంపై వైసిపి నాయకులు క్షమాపణ చెప్పకపోతే మేము కూడా వైసిపి కుటుంబ సభ్యుల గురించి పబ్లిక్ ఏమనుకుంటున్నారో మీడియా ద్వారా తెలియజేయాల్సి ఉంటుందన్నారు. మంత్రి పర్యటన ప్రభుత్వ కార్యక్రమం, దానికి ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఆహ్వానితులేనని, ఆ మాత్రం మతి కూడా లేని వారు మమ్మల్ని విమర్శించడం విడ్డూరమన్నారు. మా నాయకుడు లోకులగాంధీ ట్రస్ట్ ద్వారా డబ్బులు దోచుకొని రాజకీయాల్లోకి వచ్చినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ చేస్తే నమ్మేస్తారనుకోవడం అవివేకమన్నారు. ఆధారాలుంటే బయటపెట్టండి..లోకులగాంధీతో సహా మేమంతా రాజకీయ సన్యాసం తీసుకుంటామన్నారు. ఈ విషయంలో మేము, మా కార్యకర్తలు ఎక్కడికి రమ్మన్నా వస్తామని, పబ్లిక్‌గా మాట్లాడుదామం దమ్ముంటే ముందుకు రండి అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రీమల చంద్రరరావు, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు గడుతూరి గోవింద్ పాల్గొన్నారు.

# ప్రతీ పౌరుడు మొక్కలు నాటి మన జగనన్న పచ్చతోరణం కార్యక్రమం జయప్రదం చేయాలి : సర్పంచ్ పాగి అప్పారావు








అనంతగిరి : గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై .ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా గుమ్మకోట సచివాలయంలో గురువారం రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం గుమ్మ కోట సర్పంచ్ పాగి అప్పారావు అధ్యక్షత న విజయవంతముగా చేపట్టబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పా రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని భావితరాలకు మన మిచ్చే గొప్ప ఆస్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అనంతగిరి మండలం ఎం.పి.డి.ఓ, ఉపాధి హామీ ఏ.పి.ఓ. ఈ.సి., టి.ఏ.లు, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు, గుమ్మకోట పంచాయితీ ఉప సర్పంచ్ ఎస్.కన్నయ్య, పిఏ సియస్ డైరెక్టర్ పి. వరలక్ష్మి, వార్డ్ మెం బర్లు, పంచాయితీ కార్యదర్శిరమణ,విలేజ్ రెవెన్యూ అధికారి కోటిబాబు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, కార్యకర్తలు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

### తామరం ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా గొర్లి కృష్ణ

మాకవరపాలెం : మండలంలో తామరం పంచాయతీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా గొర్లి కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. కొయ్యూరు మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న గొర్లి కృష్ణ డిప్యూటేషన్‌పై తామరం ఇన్‌చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలను చేపట్టారు. తామరంతో పాటు మాకవర పాలెం పంచాయతీకి కూడా ఇన్‌చార్జ్ కార్యదర్శిగా వ్యవహరించ నున్నారు. ఈ రెండు పంచాయ తీలకు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తి స్తున్న బాలదొర కొయ్యూరు మండలానికి డిప్యూటేషన్‌పై వెళ్లడంతో అదే మండ లంలో పని చేస్తున్న గొర్లి కృష్ణ మాకవర పాలెం మండలానికి డిప్యూటేషన్‌పై వచ్చారు.

# 40వ వార్డులో మౌలిక వసతులు కల్పిస్తాం

## - జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : వార్డులో మౌలిక వసతులు కల్పిస్తామని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం ఆమె 5వ జోన్ 40వ వార్డు పరిధిలోని మల్కాపురం, ఎకెసి కోలనీ 1 2 పరిసర ప్రాంతాలలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన, ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌళిక వసతుల శాఖ (ఎపిఇడబ్ల్యూ ఐడి కార్పోరేషణ్) చైర్మన్ మళ్ళ విజయప్రసాద్, వార్డు కార్పోరేటర్ జి. నాగేశ్వరరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ సంయుక్తంగా మాట్లాడుతూ కాలనీలో అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని తెలిపారు. కాలనీలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, సచివాలయ వాలంటీర్లు ప్రభుత్వ సేవలు అందించడం వాటిపై స్థానిక ప్రజలును అడగగా, త్రాగు నీరు సమృద్ధిగా వస్తుందని, పారిశుధ్య సిబ్బంది ప్రతీరోజు చెత్త సేకరిస్తున్నారని, వాలంటీర్లు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్నారని తెలిపారు. ఎకెసి కోలనీలోని గెడ్డకిరువైపులా రీటైనింగ్ వాల్ నిర్మించాలని, ఎ.కె., ఎ.ఎస్.సి కొలనీలో సుమారు 436 రేకుల ఇళ్లలో ప్రజలు నివసిస్తున్నారని వారికి, వారికి ప్రభుత్వ స్కీము ఇళ్ళలో సదుపాయాలు కల్పించి ఆ ప్రదేశాలలో జిం3 ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, ఎకెసి కోలనీ 1లో మెయిన్ రోడ్ నుండి ఇ.ఎస్.ఐ. హాస్పిటల్, అమ్మవారి గుడి వరకు విశాఖ పోర్ట్ ట్రస్ట్ వారి భూమి ఖాళీగా ఉన్నందున వారితో మాట్లాడి ఆ స్థలాన్ని ఇప్పించిన యడల, అక్కడ ఉన్న ప్రజలకు మౌళిక సదుపాయాలు, ప్రధాన రహదారికి చేరుకోవాడానికి రెండవ రహదారి నిర్మించవచ్చునని, గొల్లపాలెం వాణిజ్య సముదాయంలో బినామీలు ఉన్నారని, వైఎస్ఆర్ సిపి సమన్వయ కర్త, ఎపిఇడబ్ల్యూ ఐడి కార్పోరేషణ్ చైర్మన్, కార్పొరేటర్ తెలపగా మేయర్, కమిషనర్ స్పందిస్తూ పైన తెలిపినవి పరిగణలోకి తీసుకుని వాటిని పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. రీటైనింగ్ వాల్ నిర్మాణమునకు అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గొల్లపాలెంలో వాణిజ్య సముదాయాలలో బినామీలను కార్పొరేటర్ గుర్తించి వారి లేకుండా చూడాలని ఆదేశించారు. హాకర్స్ జోన్ క్రమబద్ధీకరణ చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎకెసి కోలనీ-1లో శిధిలమైన భవనాలను గుర్తించి వాటిని మరమ్మతులు చేపట్టడానికి అంచనాలు తయారుచేసి, స్టాండింగ్ కమిటీలో పెట్టాలని అధికారులను ఆదేశించారు.

కొలనీలో ఉన్న బ్లాక్ లో అన్ని తనిఖీ చేసి వాటికి సెప్టిక్ ట్యాంక్ లు లేని యెడల వాటిని నిర్మించుటకు అంచనాలు తయారు చేయాలని సామాజిక బవనంపై సచివాలయ కార్యాలయం నిర్మించుటకు అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైధ్యాధికారి కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, ఐదవ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్య నిర్వహాక ఇంజినీర్లు చిరంజీవి, వెంకటరావు, రత్నాలరాజు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధు కుమార్, ఎఎంఒహెచ్. డా. రాజేష్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ సింహవల్లి, తాయార్ల అమ్మవారికి

# బంగారపు పూత కవచాలు బహుకరణ

- అప్పన్న స్వామి కరుణా కటాక్షాలతోనే వ్యాపారంలో రాణిస్తున్నా...
- ప్రముఖ వ్యాపారవేత్త, సంఘసేవకుడు బోకం శ్రీనివాస్






సింహాచలం : శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం శ్రీ సింహవల్లి తాయార్ల అమ్మవారికి విశాఖపట్నం జిల్లా, సబ్బవరం మండలం, తవ్వవాని పాలెం ( గ్రేటర్ విశాఖ 50 వ వార్డు మురళి నగర్ లో నివాసం ఉంటున్న) కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు బోకం శ్రీనివాస్, శిరీష దంపతులు బంగారం కోటింగ్ ఉన్న కవచాలను సమర్పించారు. గోల్డ్ కోటింగ్ పెట్టిన కాపర్ కవచాలను అమ్మవారి అలంకరణ కోసం విరాళంగా ఇచ్చారు. అనంతరం బొకం శ్రీనివాస్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వాదం అందించారు. శ్రావణ శుక్రవారం పూజల్లో అమ్మవారికి ఈ ఆభరణాలతో అలంకరిస్తారు. రాగిపై బంగారం కోటింగ్ మాత్రమే ఉండటంతో దీన్ని అప్రైజర్ లో చేర్చలేమని సంబంధిత అధికారులు తెలిపారు. గోల్డ్ కోటింగ్ ఉన్నంతవరకు అమ్మవారికి పూజలు, కైంకర్యాల్లో ఉపయోగిస్తారు. బోకం శ్రీనివాస్ గతంలో స్వర్ణ తులసీదళాలు, పేదశేషవాహనంలాంటి అనేక విరాళాలిచ్చారు. స్వామివారి చల్లని ఆశీస్సులతోనే తాను వ్యాపారం చేయగలుగుతున్నానని బోకం శ్రీనివాస్ తెలిపారు. గతంలో కూడా నిత్యాన్న దానానికి లక్షలాది రూపాయలు స్వామివారికి విరాళాలిచ్చారు.

# జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ ఛాంబర్ ప్రారంభోత్సవం





విశాఖ సిటీ : జీవీఎంసీ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లకు కేటాయించిన ఫ్లోర్ లీడర్ నూతన ఛాంబర్ ను విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ, మేయర్ హరి వెంకట కుమారి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం కు నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, ఎడ్యుకేషన్మరియు వెల్ఫేర్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ చైర్మన్ మల్ల విజయప్రసాద్, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ , నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్-2 సతీష్, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు పాల్గొని బాణాల శ్రీనివాస ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, పలువురు ప్రజా ప్రతినిధులు ఉత్తర నియోజకవర్గానికి సంబంధించిన కార్పొరేటర్లు పాల్గొన్నారు.







# కె కె రాజుని అభినందించిన ఏయూ విసి ప్రసాద్ రెడ్డి



విశాఖ సిటీ : నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమితులైన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ను ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి యూనివర్సిటీ పరిపాలనా భవనంలోని తన చాంబర్లో శాలువాతో సత్కరించి అభినందించారు.




# తిరుమలలో నకిలీ టికెట్ల కలకలం

తిరుమల: తిరుమలలో నకిలీ టికెట్ల వ్యవహారం కలకలం సృష్టించింది. భక్తులకు నకిలీ టికెట్లను అంటగడుతున్న దళారులు దందా గుట్టు రట్టు అయ్యింది. హైదరాబాద్ నుంచి వెళ్లిన భక్తులకు దళారులు మార్ఫింగ్ చేసిన రెండు రూ.300 టికెట్లను రూ.4,400కు విక్రయించారు.

ప్రతిరోజూ కేటాయించిన రూ.300 దర్శనం కోటా టికెట్ల కంటే ఎక్కువ మంది రోజువారీగా శ్రీవారి దర్శనం చేసుకుంటున్నట్లు టీటీడీ, విజిలెన్స్ అధికారులు అనుమానం రావడంతో అధికారులు ఈ వ్యహారంపై నిఘా పటిష్ఠం చేశారు. అయితే, హైదరాబాద్ భక్తులు నేడు శ్రీవారి దర్శనానికి రావడటంతో ఈ మొత్తం వ్యవహారం వెలుగోలోకి వచ్చింది.

మార్ఫింగ్ టికెట్ల వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు.



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com